సోంపురం పాఠశాలలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని సోంపురంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి-2 పి.బాల భాస్కరరావు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సోంపురం జిల్లా పరిషత్ హైస్కూల్లో జరుగుతున్న నేషనల్ అచీవ్మెంట్ సర్వేను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరిశీలకులుగా రఘు, ఫీల్డ్ ఇన్విజిలేటర్ సిహెచ్ పుష్ప, సి ఆర్ పి కే. రామ ప్రసాద్ పాల్గొన్నారు.అలాగే మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలను సందర్శించి పాటశాల పరిసరాలు,తరగతి గదులు,టాయిలెట్స్,పరిశీలించిన అంతరం విద్యార్థులుతో తెలుగు, ఇంగ్లీష్ చదివించడం రాయించడం,అంకెలు సంఖ్యలు, టేబుల్స్,కూడికలు, తీసివేతలు చేయించడం,వర్కబుక్స్ పరిశీలించారు.అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాన్న బడి భోజనం మొదలగునవి పరిశీలించిన సంతృప్తి వ్యక్తం చేశారు.

6 నుంచి రెవెన్యూ సదస్సులు

-సేవలన్నీ పూర్తిగా ఉచితం - కలెక్టర్ డా. బిఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: ఈ నెల 6 నుంచీ జనవరి 8 వరకు 33 రోజులపాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. ఈ సదస్సుల్లో అందించే సేలన్నీ పూర్తి ఉచితమని, ప్రజలు ఎటువంటీ రుసుం చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు గ్రామానికి సంబంధించిన పూర్తి సమాచారంతో సదస్సులకు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించారు. ముందుగా జేసీ ఎస్.సేతు మాధవన్ మాట్లాడుతూ, సదస్సుల షెడ్యూల్ ను, నిర్వహించే విధానాన్ని వివరించారు. సదస్సుల్లో స్వీకరించిన ప్రతీ అర్జీకి రసీదు ఇవ్వాలని, అవకాశం ఉన్నవాటిని అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ప్రతీ అర్జీని ఆన్‌లైన్లో నమోదు చేయాలని, ఆ తరువాత 45 రోజుల్లో గా వాటిని పరిష్కరించాలని చెప్పారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చే విధంగా, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా వాటిని పరిష్కరించాలని కోరారు. సదస్సుకు తాసిల్దార్, డిప్యుటీ తాసిల్దార్, ఆర్ఐ, సర్వేయర్‌తో పాటు, అటవీ, వక్ఫ్ బోర్డు, దేవాదాయ, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులు కూడా తప్పనిసరిగా పూర్తిరికార్డులతో హాజరు కావాలని ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఏరోజుకారోజు ఆన్‌లైన్లో నమోదు చేయాలని, పెద్ద గ్రామాల్లో సాయంత్రం వరకు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 502 గ్రామాల్లో రీసర్వే పూర్తి అయ్యిందని, ఆ గ్రామాల్లో రీసర్వే సమస్యలపై సుమారు 24,560 దరఖాస్తులను స్వీకరించామని తెలిపారు. వీటిలో 10,500 దరఖాస్తులు రీసర్వేకు సంబంధించినవి కాగా, 13,200 వరకు రెవెన్యూ సమస్య లపైనే వచ్చాయని చెప్పారు. ఎమ్మెల్యే లోకం నాగమాధవి మాట్లాడుతూ, తమకు వచ్చే సమస్యల్లో సుమారు 60శాతం వరకు రెవెన్యూకు సంబంధించినవేనని చెప్పారు. ఏపి మార్క్ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయ భూసేకరణలో పలు అవకతవకలు జరిగాయని చెప్పారు. సుమారు 152 మంది అసలు హక్కుదారులకు నేటికీ పరిహారం అందలేదని, వారికి న్యాయం చేయాలని కోరారు. ప్రజాసంఘాల నాయకులు రాంబాబు, తుమ్మి అప్పలరాజు దొర, జి.శ్రీనివాసరావు తదితరులతో పాటు సమావేశంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, మండల ప్రత్యేకాధికారులు, ఎస్‌డిసిలు, ఆర్‌డిఓలు, తాసిల్దార్లు, ఎస్‌జీఓలు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యే లక్ష్యంగా

7న మెగా పేరెంట్. టీచర్స్ సమావేశాలు

అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వినూత్నంగా నిర్వహణ

ప్రత్యేక ప్రణాళిక రూపొందించిన ప్రభుత్వం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, కార్య సాధన, దూరదృష్టిని అలవాటు చేయడమే ధ్యేయంగా డిసెంబరు 7వ తేదీన అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. మునుపెన్నడూ జరగని విధంగా, వినూత్నంగా, విభిన్నంగా ఒక పండుగ వాతావరణంలో ఈ సమావేశాలను నిర్వహించనుంది. దీనిలో భాగంగా జిల్లాలోని అన్ని 1796 ప్రభుత్వ పాఠశాలలు, కెజిబివిలు, ఆశ్రమ, ఆదర్శ పాఠశాలల్లో ఈ ఉత్సవ వేడుకను నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సమాయత్తమయ్యింది. ఈ సమావేశాలల్లో సుమారు లక్షా, 30వేల మంది విద్యార్థులతో పాటు, వారి తల్లితండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, దాతలు పాల్గొంటారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, సామాజిక బాధ్యతను అలవాటు చేయడం, స్ఫూర్తిని నింపడం, వారిలోని సాంస్కృతిక ప్రతిభను వెలికి తీసేవిధంగా ఈ సమావేశాలను నిర్వహిస్తారు. తమ సృజనాత్మకతను బట్టి విద్యార్థులే సొంతంగా ఆహ్వాన పత్రాలను రూపొందించి, తల్లితండ్రులను సమావేశాలకు ఆహ్వానిస్తారు. అలాగే ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ప్రజాప్రతినిధులను సైతం విద్యార్థులే ఆహ్వానిస్తారు. ఒక సమావేశానికి ఒక ప్రజాప్రతినిధిని మాత్రమే ముఖ్య అతిధిగా ఆహ్వానించనున్నారు. పాఠశాలను అందంగా అలంకరిస్తారు. స్వాగత ద్వారాన్ని ఏర్పాటు చేస్తారు. సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు. తల్లితండ్రుల్లో మహిళలకు రంగోళి, పురుషులకు టగ్ ఆఫ్ వార్ పోటీలను నిర్వహిస్తారు. ఈ సమావేశాలను సమన్వయంతో, సజావుగా నిర్వహించేందుకు, వివిధ పనులను నిర్వహించేందుకు ప్రతీ పాఠశాల స్థాయిలో 12 రకాల కమిటీలను ఏర్పాటు చేశారు. కార్యక్రమాల పర్యవేక్షణకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీని కూడా ఏర్పాటయ్యింది.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

విద్యార్థుల ఆరోగ్యంపై రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లో భాగంగా విద్యార్థులకు ముందుగానే ఆరోగ్య పరీక్షలను నిర్వహించి, డిసెంబరు 7న మెగా పేరెంట్స్ హెల్త్ కార్డులను అందజేయనున్నారు. జిల్లాలో 3 నుంచి 19 సంవత్సరాలు వయసు ఉన్న సుమారు 2,58,000 మందికి ఆరోగ్య పరీక్షలను నిర్వహించడానికి ప్రణాళికను రూపొందించారు. తొలిదశ క్రింద నియోజకవర్గానికి ఐదు విద్యాసంస్థలను ఎంపిక చేసి, సుమారు 5 వేల మంది చొప్పున జిల్లా వ్యాప్తంగా 35వేల మందికి వైద్య పరీక్షలను నిర్వహించి హెల్త్ కార్డులను సిద్ధం చేశారు.

పండగ వాతావరణంలో కలెక్టర్ డా. బిఆర్ అంబేద్కర్

మెగా పేరెంట్, టీచర్స్ సమావేశాలను ఒక పండుగ వాతావరణంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సమావేశాలు ప్రతీ ఒక్కరికీ ఒక మధుర స్మృతిలా మిగిలిపోవాలి. విద్యార్థుల్లో స్ఫూర్తిని రగల్చాలి. వారిలో సృజనాత్మకతను వెలికి తీసి, ప్రతిభకు పట్టం కట్టాలి. నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, ఉత్తీర్ణతను పెంచేందుకు ఈ సమావేశాలు దోహదపడాలి.

జాతీయ కబడి పోటీలకు అనురాధ ఎంపిక

విశాలాంధ్ర- విజ యనగరం ఫోర్ట్ : ఈనెల 7 నుండి 10వ తేదీ వరకు హర్యానా రాష్ట్రం లో జరగబోయే స్కూల్ గేమ్స్ అండర్ 19 జాతీయ కబడ్డీ పోటీలకు విజయనగరం చెందిన శ్రీనివాస జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఎస్.అనురాధ ఎంపికైంది. ఈమె ఎంపిక పట్ల వ్యాయామ ఉపాధ్యాయిని సౌదామని కళాశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాం డెంట్లు హర్షం వ్యక్తం చేశారు.

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య..

విశాలాంధ్ర -చీపురుపల్లి : చీపురుపల్లి రైల్వేస్టేషన్ లో బుధవారం గూడ్స్ రైలు కింద పడి రఘుమండ వాసు(55) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే ఎస్సై ఎం మధుసూదనరావు అందించిన వివరాల మేరకు చీపురుపల్లి మండలం పత్తికాయవలస గ్రామానికి చెందిన రఘు మండ వాసు అనే వ్యక్తి గత కొద్దికాలంగా మద్యానికి బానిసై తిరిగేవాడిని. ఆ క్రమంలోనే రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడి ఉంటారని ఎస్సై వివరించారు. ఇతడికి భార్య, ఒక కుమార్తె ఒక కుమారుడు ఉన్నారన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఎంపీడీవో



విశాలాంధ్ర - రాజాం: రాజాం మండలంలోని కంచరాం, రాజయ్య గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపిడిఓ వావిలపల్లి శ్రీనివాసరావు పరిశీలించారు. ఉపాధి పనులతో సిసి రోడ్లు, డ్రైన్లు నిర్మాణం జరుగుతోంది. పనులు పరిశీలన అనంతరం ఆయన సచివాలయం ఉద్యోగులతో సమావేసమై వివిధ అంశాలపై సమీక్ష జరిపారు.

పెనుబాకలో వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలం పెనుబాక గ్రామానికి చెందిన కొందరు వాంతులు విరోచనాలతో రాజాం ప్రాంతీయ హాస్పిటల్లో చికిత్స పొందుతుండడంతో ముందు జాగ్రత్త చర్యగా డయేరియా ప్రబలకుండా అధికారులు అప్రమత్తమై గ్రామంలో బుధవారం వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నారు. గ్రామంలోని తాగు నీటిని సంబంధిత సిబ్బంది పరిశీలించి నమూనాలు సేకరించారు.

6 నుండి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు: తహశీల్దార్ ఆదిలక్ష్మి

విశాలాంధ్ర -గుర్ల: మండలంలోని ఈనెల ఆరో తేదీ నుండి అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు జరుగుతాయని. తహశీల్దార్ పి. ఆదిలక్ష్మి తెలిపారు ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని ఆమె కోరారు

రహదారి భద్రత పట్ల అప్రమత్తత అవసరం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విద్యార్థులందరూ ఖచ్చితంగా రహదారి భద్రత నియమనిబంధనలను తెలుసుకోవాలని తదనగుణంగా మెలిగి నట్లైన రహదారి ప్రమాదాలను నివారించవచ్చని స్థానిక ఎస్.వి.న్ నగర్లో గల శ్రీ చైతన్య పాఠశాల బ్రాంచ్ ప్రాంతీయ పర్యవేక్షకులు వి శ్రీనివాసరావుఅన్నారు. మంగళవారం శ్రీ చైతన్య విద్యాసంస్థ ప్రతిష్టాత్మకంగా ప్రతినెలా నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా సేఫ్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లకార్డ్స్ పట్టుకుని రవాణా భద్రత నినాదాలను ప్రజలకు తెలియజేస్తూ రింగ్ రోడ్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. శ్రీధర్ బాబు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ 18 సంవత్సరాలు వయసులోపు పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ చేసే డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని విద్యార్థి దశనుండే పిల్లలందరూ రహదారి భద్రత నియమాలను తెలుసుకుంటే తన విలువైన జీవితాన్ని కోల్పోకుండా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ విక్రమ్ విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల డీన్లు సూర్యచంద్ర ,సత్యనారాయణ, చిన్నమనాయుడు, శేషగిరి పాల్గొని విద్యార్థులకు రహదారి నియమాల పట్ల అప్రమత్తం చేశారు.

మక్కువ రాజేశ్వరి విద్యార్థులకు ఏకరూప టీ-షర్టులను బహుకరణ

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో కొంగవాని పాలెంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయినిగా పనిచేసే ఇటీవలే స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన మక్కువ. రాజేశ్వరి 25 మంది పాఠశాల విద్యార్థులకు 6000 రూపాయలు విలువచేసే ఏకరూప టీ-షర్టులను బహుకరించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల లోని విద్యార్థులు క్రమశిక్షణతో, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించాలనే ఉద్దేశంతో వీటిని అందించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. వీటిని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుని , బాగా చదువుకుని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అళ్ల .వెంకటేష్, ఉపాధ్యాయులు పబ్బి రెండి. శివప్రసాద్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్ కరగాని ఉమ, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ చెంగయ్యపై దాడిని ఖండించిన సోము రాంబాబు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్టు : తిరుపతి జిల్లాలో ఎస్వి యూనివర్సిటీ విధుల్లో ఉన్న ఎస్సీ వర్గానికి చెందిన ప్రొఫెసర్ చెంగయ్య మత బోధనలు చేస్తున్నారనే నెపంతో ఉద్దేశపూర్వకంగా కక్షపూరితంగా ప్రొఫెసర్ చెంగయ్య చాంబర్లో కి ప్రవేశించి అతనిపై దాడి చేసి ఆఫీసులో ఉన్న ఫోటో ఫ్రేములను ఫర్నిచర్ ను ధ్వంసం చేసి దారుణంగా కొట్టడం జరిగిందని బి. ఎస్. పి రాష్ట్ర కార్యదర్శి సోము రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారులో ప్రయాణిస్తున్న సమయంలో దారిలో అడ్డగించి కారును ధ్వంసం చేయడం జరిగిందని గాయాలు పరచాలనే ఉద్దేశంతో పెద్దపెద్ద రాళ్లతో హత్య ప్రయత్నం జరిగిందని ఈ చర్యలను బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. దళిత బహుజనులు ఉన్నత స్థాయిలో ఉండడం ఏ మాత్రం ఓర్వలేక అగ్రకుల మనువాదులు ఒక పథకం ప్రకారం ఇలాంటి దాడులు చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఇలాంటి చర్యలను బహుజన సమాజం తిప్పుపడుతుందని హెచ్చరించారు .ప్రొఫెసర్ చెంగయ్య పై జరిగిన దాడిని విచారణ జరిపించి దాడి జరిపిన మతోన్మాదులను అరెస్ట్ చేయాలని సోము రాంబాబు అన్నారు.

పారా లీగల్ వాలంటీర్లు నియామకానికి ఈనెల 18 లోగా దరఖాస్తులు ఆహ్వానం

మండల న్యాయ సేవాసంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి అరుణశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి: స్థానిక కోర్టు పరిధిలో పారాలీగల్ వాలంటీర్లు నియామకం కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ పిలుపునిచ్చారు.పారాలీగల్ వాలంటీర్లుగా విధులు నిర్వర్తించిన వారికి ఎటువంటి వేతనం ఇవ్వబడదని స్వచ్ఛందంగా సేవలు అందించడానికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులు ని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 18లోగా దరఖాస్తులను మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ వారికి దరఖాస్తులు పంపించాలని కోరారు.

అధిక రేట్లతో.. సినీ ప్రేక్షకులపై నిలువ దోపిడి...

పెంచిన సినిమా టికెట్లు ధరలు తగ్గించాలి : సిపిఐ

విశాలాంధ్ర-బొబ్బిలి : దేశవ్యాప్తంగా రేపు. తెలుగు రాష్ట్రాల్లో ఈరోజు రాత్రి 9 గంటలకు ప్రారంభం కానున్న పుష్ప 2 సినిమా టికెట్లు ధరలు థియేటర్లలో ఆకాశాన్ని అంటుతున్నాయని. దీనివలన సినీ ప్రేక్షకులపై కోట్లాది రూపాయల భారం పడుతుందని. దీనిపైకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సినీరాజకీయ అభిమానాన్ని పక్కనపెట్టి సినీ ప్రేక్షకులపై అధిక ధరలు బారాలు పడకుండా న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ మునకాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం విలేకరులతో మాట్లాడారు. పుష్ప2 సినిమా విడుదల అయ్యే థియేటర్లలో ఒక్కో టిక్కెట్ 900 రూపాయల నుండి బ్లాక్ లో 1500వరకు విక్రయిస్తున్నారని. దీనివలన సామాన్య. మధ్యతరగతి సినీ ప్రేక్షకులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారనిఅన్నారు. సినిమా థియేటర్లలో కనీస వసతులు లేకపోయినా పట్టించుకోని సంబంధిత అధికారులు. దీనినే ఆసరాగా చేసుకొని థియేటర్లో యాజమాన్యాలు వారి ఇష్టానుసారంగా టికెట్ల ధరలను నిర్ణయిస్తున్నారని. సంబంధిత అధికారులు థియేటర్ల లో ప్రేక్షకులకు కలిగిస్తున్నటువంటి సౌకర్యాల పైన. థియేటర్లలో అమ్ముతున్నటువంటి తినుబండారాల రేట్లపైన దర్యాప్తు నిర్వహించాలని ,థియేటర్లలోఅమ్ముతున్నటువంటి టికెట్ల ధరలను. థియేటర్ బయట పెట్టాలని. డిమాండ్ చేశారు. పెంచిన టికెట్ ధరలను తగ్గించాలని కనీస వసతులు కల్పించలేని అధిక ధరలకు టికెట్లు అమ్ముతున్న థియేటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసి. బ్లాక్ టికెట్లను నియంత్రించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఆయా థియేటర్లో ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

కృష్ణాపురం రోడ్డు నిర్మాణమునకు ఎమ్మెల్యే కి వినతి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: పూర్తిగా పాడైపోయిన దారు రోడ్డు నిర్మాణమునకు కృషి చేయండి అని ఎస్. కోట మండలం కృష్ణాపురం పరిసర ప్రాంత ప్రజలు బుధవారం లక్కవరపుకోట మండల కేంద్రంలో ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీతంపేట నుంచి మునిసిపల్ పరిధిలో ఉన్న కృష్ణాపుర మీదుగా వెళ్ళు తారు రోడ్డు పది సంవత్సరాల నుంచి పాడైపోయి ఉన్నందున పాఠశాలకు వెళ్లడానికి విద్యార్థులు, అత్యవసర పరిస్థితిలో ఎస్ కోట ఆసుపత్రులకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ రోడ్డు సీతంపేట నుంచి కృష్ణాపురం మీదుగా తాటిపూడి, మధుపడ, మునిడి పల్లి, వేములపల్లి మీదుగా ప్రయాణం ప్రయాణికులు చేస్తుంటారని ఈరోడ్డు జి. వి. ఎం. సి పరిధిలో ఉన్నందున కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు మంజూరు చేసి నిర్మాణమునకు కృషి చేస్తారని కోరుతున్నామన్నారు. తప్పకుండా రోడ్డు నిర్మాణమునకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జివిస్ నాయుడు, జె. రామసత్యం తదితరులు పాల్గొన్నారు.

గిరిశిఖర గురిలోవ గ్రామానికి రోడ్డు నిర్మాణానికి సర్వే

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్ : ఎస్ కోట మేజర్ పంచాయతీకి చెందిన గురిలోవ గిరిజన గ్రామానికి రెండు కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి సదుపాయం కోసం పంచాయతీరాజ్ శాఖ అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నియోజకవర్గ నాయకుడు వబ్బిన సన్యాసినాయుడు మాట్లాడుతూ. ప్రధానమంత్రి జనమన్ పథకము క్రింద జిల్లాలో 52 గిరిజన గ్రామాలను ప్రభుత్వం గుర్తించింది.మండలములో 12 గిరిజన గ్రామాలను గుర్తించారని. గుర్తించిన గిరిజన గ్రామాలలో మౌళిక సదుపాయాలన్ని కల్పించే లక్ష్యముతో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి జన్,మన్ పథకము తీసుకువచ్చిందని మండలంలోని దారపర్తి పంచాయతీ గుణపాడు, వేపాడ మండలం గడబవలస,పంచాయతీలకు రోడ్డు నిర్మాణము కొరకు నిధులు మంజూరు అయ్యాయని. తదుపరి రేగపుణ్యగిరికి 3.5 కిలోమీటర్ల రహదారికి 5.30కోట్లు బర్మా కాలనీ నుండి గురులోవ గిరిజన గ్రామానికి రెండు కిలోమీటర్ల 40ఫీట్ రోడ్డు నిర్మాణమునకు ప్రతిపాదనలు తయారు చేస్తామని పంచాయతీ రాజ్ ఏ ఈ ఈ ఐశ్వర్య తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సర్వేయర్ రాజేష, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

పుణ్యగిరి పభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్ : ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ఈ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. కేశవరావు మరియు జె కె సి కోఆర్డినేటర్ డాక్టర్ జి.ఈరన్న సంయుక్తంగా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ జాబ్ మేళాకు పదవ తరగతి నుంచి పీజీ పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాలు గల విద్యార్థిని, విద్యార్థులు అర్హులని వారు తమ యొక్క ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఆధార్ కార్డు తో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెమినార్ హాలు నందు హాజరు కావాలని జాబ్ మేళా కోఆర్డినేటర్ జి.ఈరన్న తెలిపారు. ఈ జాబ్ మేళాకు మెడ్ ప్లస్ ఫార్మసీ మరియు జాబ్ డీలర్స్ కంపెనీలు హాజరవుతాయని అర్హత కలిగిన అభ్యర్థులను వారి కంపెనీ లో ఎంపిక చేసుకోవటం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిని నిరుద్యోగ యువత తమ వివరములను skilluniverse.apssdc.in వెబ్ సైట్ నందు తప్పనిసరిగా నమోదు చేసుకొని, రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమ్ ,ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, 1 పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబు మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలుకు ఈ క్రింది ఫోన్ ఫోన్ నెంబర్ 7995691295 సంప్రదించాలని తెలిపారు.

సైబర్ నేరాలపై మహిళా పోలీసులు అవగాహన కల్పించాలి



విశాలాంధ్ర -రామభద్రపురం: సైబర్ నేరాలపై మహిళా పోలీసులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నారాయణ రావు అన్నారు. బుధవారం పోలీస్‌స్టేషన్లో మహిళా పోలీసులకు సైబర్ మోసాలపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి సైబర్ మాసాలు ఇటీవల జరుగుతున్న దొంగతనాలు బెల్ట్ దుకాణాలు గంజాయి తదితర కార్యకలాపాలు గ్రామాలలో నిర్వహించకుండా చూడాలని మహిళా పోలీసులకు తెలిపారు. గ్రామంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెలమల ప్రసాదు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

గుడి నిర్మాణంకు బేబీ నాయన రూ.30 విరాళం

విశాలాంధ్ర -రామభద్రపురం: మండలంలోని మామిడి వలస గ్రామంలో నల్ల మారమ్మ తల్లి గుడి నిర్మాణమున కొరకు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన30 వేల రూపాయలు ఆ కమిటీ సభ్యులకు బుధవారం అందజేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ 10 వేల రూపాయలు మామిడి వలస గ్రామానికి చెందిన నడుపూరు సురేష్ 5 వేల రూపాయలు మండల తెలుగుదేశం పార్టీ పార్టీ కార్యాలయంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ రవ్వ ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి పన్ను చెల్లించకపోతే చర్యలు తప్పవు

రాజాం మున్సిపల్ కమిషనర్ కీలక నిర్ణయం

విశాలాంధ్ర -రాజాం: రాజాం మున్సిపాలిటీలో నీటి పన్ను చెల్లించకపోతే చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ జె. రామప్పల నాయుడు తెలిపారు. మున్సిపాలిటీ లో ఉన్న కుళాయి కనెక్షన్ల నుంచి రూ. 3.23 కోట్ల మేరకు పన్ను బకాయిలు వసూళ్లవ్వాల్సి ఉండగా, రూ.1.12 కోట్ల మేరకు వసూలైందని చెప్పారు. 37% వసూళ్ల లక్ష్యాలు సాధించామన్నారు. చాలా మంది కుళాయి పన్ను చెల్లించాల్సి ఉందన్నారు. ఇక నుంచి చర్యలు తప్పవని స్పష్టం చేసారు. నీటి పన్ను చెల్లించకపోతే, కుళాయి కనెక్షన్ కట్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు బుధవారం కొండంపేట గ్రామంలో కుళాయి కనెక్షన్లు సిబ్బంది కట్ చేసారన్నారు. పన్ను వసూళ్లలో రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. నీటిని వాడకం చేస్తున్నవారు నెలకు వందరూపాయలు వంతున పన్ను చెల్లించాల్సి ఉందన్నారు. నెలకు వంద రూపాయలకు నీటిని వాడకం చేస్తున్నవారంతా ఆలోచన చేయాలన్నారు. వెంటనే పన్ను బకాయి చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి ఆ సహకరించాలని ఆయన కోరారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

టీడీపీ నియోజక వర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు మజ్జి విజ్ఞప్తి



విశాలాంధ్ర-వంగర : దళారులను నమ్మి మోసపోవద్దని రాజాం నియోజక వర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతి రైతుకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి సకాలంలో నగదును రైతులు ఖాతాలో48 గంటల్లో జమ చేస్తుందని తెలిపారు.ఎంతో ఆరుగాలం శ్రమించి పండించిన పంటను దళారులను నమ్మి, అమ్మి మోసపోవద్దని కోరారు. అదే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుంద న్నారు.ప్రభుత్వం రైతులు శ్రేయస్సు దృష్ట్యా ధాన్యం రైతులకు అనుకున్న రేటును రైతు ఖాతాల్లో ధాన్యం ఏ గ్రేడు ధాన్యానికి రూ.2320 ధాన్యం బస్తాకి రూ. 2300 యల నిధులను జామచేస్తుందుని పేర్కొన్నారు. రైతులకు మా కూటమి ప్రభుత్వం ఎవరికైనా తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చునని, అయితే దళారులకు మాత్రం ఇవ్వవద్దని కోరారు.

ఘంటసాల విగ్రహానికి క్షీరాభిషేకం, గళార్చనలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఘంటసాల 102వ జయంతి సందర్భంగా పట్టణంలోని అయ్య కోనేరు దరి శ్రీమారుతి భక్తమండలి (గుచ్చి) వద్ద గల ఘంటసాల విగ్రహానికి ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యంలో కళాపీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.భీష్మారావు, అధ్యక్షుడు గ్రంధి విష్ణుమూర్తి, కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావులు క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసారు,కళాపీఠంసభ్యులు సూర్య నారాయణ,కె.ప్రకాష్, అబ్దుల్ కరీంలతోపాటు కళాకారులు సాహితీ వేత్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు ఆలయప్రాం గణంలో గల శివాలయంలో ను, ఆంజనేయస్వామి ఆలయం లో పూజలు నిర్వహించారు.ఘంటసాలను సంగీత రంగాన ప్రోత్సహించి సినీరంగం ప్రవేశానికి ప్రోత్సహించిన ప్రముఖ హరికథకులు కీ.శే.చొప్పల్లి సూర్యనారాయణ భాగవతార్ విగ్రహానికి కళాపీఠం సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు విష్ణుమూర్తి, సర్వేశ్వరరావు లు ఘంటసాల జీవిత విశేషాలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఆనందగజపతిఆడిటోరియంలో 12గంటల నిర్విరామ ఘంటసాల స్వరాభిషేకం నిర్వహణగురించి తెలిపారు.

ఏవియేషన్ ఫ్యూయల్ ఫాం నిర్మాణానికి స్థల పరిశీలన

విశాలాంధ్ర-భోగాపురం : విమానయాన ఇంధన నిల్వ కేంద్రం నిర్మాణం కోసం ఆర్‌డిఓ దాట్లకీర్తి మంగళవారం స్థల పరిశీలనా చేసారు. అంతర్జా తీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయం సరిహద్దులో ఏమంటాం రావివలస గ్రామంలోని సెర్వే నెంబర్ 100,101 ఉన్న స్థలాన్ని పరిశీలనా చేసారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.సురేష్, ఆర్. ఐ ఇమ్రాన్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర విజయనగరం
పేజి : 2
గురువారం 5, డిసెంబర్ 2024

గంట్యాడ కేజీబీవీ స్కూల్ ను సందర్శించిన అకాడమిక్ మానిటరింగ్ టీం

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ కేజీబీవీ పాఠశాలను అసిస్టెంట్ జిసిడిఓ గాయత్రి ఐఈ కోఆర్డినేటర్ భారతి బుధవారం కేజీబీవీ పాఠశాలను సందర్శించి విజిట్ చేయడం జరిగినది. విజిట్ లో భాగంగా విద్యార్థుల సామర్థ్యాలను టెన్త్ ఇంటర్మీడియట్ పంచతంత్ర యాక్షన్ ప్లాన్ ను పరిశీలించడం జరిగినది స్టాఫ్ మీటింగ్ కండక్ట్ చేసి సూచనలు సలహాలు అందజేశారు స్కూల్ పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మరణించిన పోలీసు కుటుంబానికి చేయూత' ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖలో పని చేసి, ఇటీవల మరణించిన పోలీసు కానిస్టేబులు కుటుంబానికి చేయూతను అందించేందుకు పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన మొత్తాన్ని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబాలు అర్ధంతరంగా తమ కుటుంబ యజమానిని కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారికి ప్రభుత్వం నుండి బెనిఫిట్స్ అందేంత వరకు వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకొనేందుకు పోలీసుశాఖకు చెందిన ఉద్యోగులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, కొంత మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు చేయూత"గా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందన్నారు. జిల్లా పోలీసుశాఖలో విజయనగరం జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో కానిస్టేబులుగా పని చేస్తూ, షేక్ బాబా అనారోగ్య కారణాలతో సెప్టెంబరు 24న మరణించగా, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు 'చేయూత'గా పోలీసు సిబ్బంది ప్రోగు చేసిన రూ. 1,47,900/- ల చెక్ ను వారి సతీమణి షేక్ పర్వీన్ నిషా కు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ప్రభుత్వం నుండి రావాల్సిన బెనిఫిట్స్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం సకాలంలో కల్పించే విధంగా చర్యలు చేపడతామని, వెంటనే దరఖాస్తు చేయాలని, ఇతర ధృవీకరణ పత్రాలను జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని బాబా సతీమణికి జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ శ్రీ ఎ.ఎస్.వి.ప్రభాకర రావు, పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు కూలి సంఘం రాష్ట్ర మహాసభల సావనీర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : పట్టణంలో ఏపీటీఎఫ్ కార్యాలయం వద్ద ఏలూరులో నిర్వహించబడిన రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలు సావనీరు నుఆ ఆవిష్కరించారు. ఈ సభకు ఏఐఎఫ్టియు న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెహరా శంకరరావు అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య వక్తగా వచ్చిన కందాపు పాల్గొనరావు (అడ్వకేట్) సావనీర్ ను ఆవిష్కరించారు. పెట్టుబడిదారుల నుంచి రైతాంగాన్ని ఎలా కాపాడు కోవాలి, అలాగే రైతు కూలీలను ఎలా రక్షించాలనే విషయాలు ఈ సావనిర్ లో దేశ పరిస్థితులు గురించి వివరంగా చెప్పడం జరిగింది దేశ సంపదలన్నీ కూడా విదేశీ పెట్టుబడిదారులకు అప్పగించడం జరుగుతుందని మాట్లాడారు. ఈ సభలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి దంతులూరివర్మ మాట్లాడుతూ రైతాంగం పూర్తిగా సంక్షోభంలో నెట్టబడిందని, పండించిన పంటకు గిట్టుబాటు ధరలేక దాదాపు 3 లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు బహుళ జాతి కంపెనీలకు అప్పగించడానికి పాలకులు కోరుకుంటున్నారని, కంపెనీ వ్యవసాయక ,కార్పొరేట్ వ్యవసాయక రంగంగా మార్చడానికే ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. గత నాలుగు సంవత్సరాలుగా రైతాంగానికి ఎంఎస్పీ ధర ఉండాలని పంజాబ్, హర్యానా లాంటి రాష్ట్రాల్లో కూడా పోరాటాలు జరిగాయని తెలిపారు. వ్యవసాయ రంగంలో ఉపయోగపడే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను మూసివేశారన్నారు. ఈ కార్యక్రమంలోఏఐఎఫ్టీయూ న్యూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి నారాయణరావుమాట్లాడుతూ కార్మిక వర్గం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసి కార్మిక రంగంలో ఉన్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల జీవితాలను నాశనం చేశారన్నారు. నవయువ సమాఖ్య అప్పలరాజు మాట్లాడుతూ ఎంతోమంది ఉపాధి చేస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రైవేటీకరించడం మూసివేయడం దారుణమని చెప్పారు.

6న కే.జీ.పూడిలో ఉచిత మెగా వైద్య శిబిరం

బాయిరెడ్డి ఫౌండేషన్, ఫినామ్, ఓమ్ని ఆర్కే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులచే వైద్య శిబిరం

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కొండగంగుపూడిలో ఈనెల 6న అనగా శుక్రవారం బాయిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని బైరెడ్డి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.కొండగంగుపూడిలో గల గిరిజన ఆశ్రమ పాఠశాల సమీపంలో నిర్వహిస్తున్న ఉచిత మేగా వైద్య శిబిరం నిరుపేదల ఆరోగ్యం దృశ్య గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని ఆకాంక్షతో, ఫినామ్ మరియు ఓమ్ని ఆర్కే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించం జరుగుతుందన్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభానికి ముఖ్యఅతిథిగా శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి చేతుల మీదుగా ప్రారంభించబడునని అలాగే అనుభవజ్ఞులైన ప్రముఖ వైద్య బృందం.ఈ వైద్య శిబిరంలో పాల్గొని వారి సేవలను అందిస్తారన్నారు.అలాగే ప్రముఖ వైద్య నిపుణులు 1)డాక్టర్. బి.వి.ఆర్.ఎన్. వర్మ(ఎంబిబిఎస్. డి. ఆర్థో, ఎంసిహెచ్ ఆర్థో)- ప్రసిద్ధ ఆర్థోపెడిక్ సర్జన్.డాక్టర్ 2)ఎస్.వి.ఎస్.ఏ. రాజు కాకర్లపూడి- కన్సల్టెంట్ (పీడియాట్రిషన్,ఆస్థమా,అలర్జీ స్పెషలిస్ట్)ఈ శిబిరంలో పాల్గొంటారని,అలాగే వారు అందించే వైద్య సేవలు 1). సాధారణ ఆరోగ్య పరీక్షలు- రక్తపోటు (బీపీ)- షుగర్- హీమోగ్లోబిన్-ఇతర పోషక లోపాలు 2) కంటి పరీక్షలు- లాంగ్ సైట్, షార్ట్ సైట్- గ్లాకోమా, కాటరాక్ట్3).నోటి క్యాన్సర్ స్క్రీనింగ్- స్క్రీనింగ్ బూత్-కౌన్సెలింగ్ అవగాహన సెషన్లు4).దంత పరీక్షలు-ప్రాథమిక దంత పరీక్ష-బేసిక్ క్లీనింగ్.5).ఉచిత మందుల పంపిణీతో పాటు వృద్ధులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని వైద్యం సేవల కోసం వచ్చే పెదలకు ప్రత్యేకంగా రెండు ఆటోలు అందుబాటులో ఉంచి వైద్య శిబిరంకు తరలిస్తామన్నారు.ఈ వైద్య శిబిరం శుక్రవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. నిరుపేదల ఆరోగ్యమే ధ్యేయంగా - మా బాయిరెడ్డి ఫౌండేషన్ బాధ్యతని, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి అత్యుత్తమ సేవలను అందించే ఈ సదా అవకాశంను చుట్టుపక్కల గ్రామాల కుటుంబ సభ్యులు,పిల్లలు, పెద్దవారు అందరూ హాజరై ఆరోగ్య సేవలను పొందవచ్చని, ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం,మెరుగుపరుచుకోవాలని వారు కోరారు.

ఉపాధి హామీ పథకం ద్వారా శత శాతం సబ్సిడీపై పశుగ్రాస పెంపకం

విశాలాంధ్ర-గంట్యాడ : పాడి పశువులకు జీవనాధారమైన పశుగ్రాస పెంపకం గురించి ప్రభుత్వం 100% రాయితీపై పశుగ్రాసం పెంచుకోవచ్చని గంట్యాడ పశు వైద్య సహాయ సంచాలకులు రెడ్డి కృష్ణ తెలిపారు. రైతులు తమ భూమిలో పది సెంట్లు నుంచి 50 సెంట్లు వరకు పశుగ్రాసాన్ని పెంచుకోవచ్చనిఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు నీటి సౌకర్యానికి బోరు ఉండాలని ఉపాధి హామీ జాబ్ కార్డు ఆధార్ కార్డు తెలుపు రేషన్ కార్డు బ్యాంకు పాస్బుక్ భూమికి సంబంధించిన వన్ బి పత్రము గ్రామ సభ తీర్మానము చేసి రైతు సేవా కేంద్రము లేదా పశు వైద్యశాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

గంటానకు గద్దర్ పురస్కారం...

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలం రావివలస గ్రామానికి చెందిన సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్, జిల్లా దళిత నాయకులు గంటాన అప్పారావు ప్రజాయుద్ధనౌక గద్దర్ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం నాడు ఉత్తరాంధ్ర కమిటీ సమన్వయకర్త ఉదయ భాస్కర్ గంటా నా ఎంపికను ప్రకటించారు. ఈనెల 12న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం లో తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్మన్ గద్దర్ కుమార్తె వెన్నెల గద్దర్ చేతులు మీదుగా ఈ పురస్కారాన్ని గంటానా అందుకోనున్నారు. ఈ మేరకు బుధవారం నాడు చీపురుపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు స్థానిక బహుజన కళామందిర్ కార్యకర్తలు సభ్యులు గంటానను దుస్సాలువుతో కప్పి సత్కరించారు.

అటవీ కార్పొరేషన్ చైర్మన్ కలిసిన టిడిపి నాయకులు



విశాలాంధ్ర-దత్తిరాజేరు: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు ను బుధవారం కోమటి పల్లి పెట్రోల్ బంక్ జంక్షన్ వద్ద టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చప్ప చంద్రశేఖర్, గోబ్యాం ఎంపీటీసీ వంగపండు కృష్ణమూర్తి, కేశవరావు,గేదెల రామసత్యం,మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియ జేసారు ఆయన తో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఘంటశాల జయంతి వేడుకలు

విశాలాంధ్ర-గరివిడి : బుధవారం ఘంటశాల వెంకటేశ్వరరావు మాస్టారి 102వ జయంతి సందర్భంగా వారికి ఘనంగా ఉదయం 7.30 గంటలకు సహాయ్ పార్క్, టీచర్స్ కాలనీ యందు గల వారి విగ్రహానికి పుష్పమాలల తో నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సహాయ్ అధ్యక్షులు ఉప్పు శ్రీను మాట్లాడుతూ తాము 29.12.24 న ఆదివారం సాయంకాలం 5.00 గంటల నుండి సీతారామ కళ్యాణ మండపంలో "నాడు-నేడు" సంగీత విభావరి కార్యక్రమం చేయబోతున్నమని, ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది కళాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అంతా వచ్చి ఆనందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు వాకడ శ్రీనివాసరావు ఎస్ఎంఎస్ ఫెర్రో డైరెక్టర్ వాకడ గోపి, సర్పంచ్ ప్రమీల కుమార్, ఉప సర్పంచ్ బమ్మిడి కార్తీక్, సహాయ్ అధ్యక్షులు ఉప్పు శ్రీను, శివసాయి స్కూల్ ప్రిన్సిపల్ గణేశ్వరరావు, శ్రీసత్య శ్రీను మాష్టారు, శివుకు కాంతారావు, సరిధి రాంబాబు , విద్యా సాగర్ మాష్టారు, కెల్ల రవణ, దుబాయ్ శంకర్, కిరణ్ పాల్గొనటం జరిగింది.

తల్లిదండ్రులకు భోజనం నిమిత్తం కనీసం రూ 30/-లు ఇవ్వాలి

డిప్యూటీ డిఈఓ కి ఏపీ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం (సిఐటియు) వినతి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : డిసెంబర్ 7న రాష్ట్రవ్యాప్తంగా మెగా టీచర్స్ అండ్ పేరెంట్స్ మీటింగ్ కు హాజరయ్యే తల్లిదండ్రులకు మధ్యాహ్న భోజనం నిమిత్తం ఒక్కొక్కరికి కనీసం 30 రూపాయలు చెల్లిస్తే తప్ప మంచి భోజనం పెట్టలేమని ఏపీ మధ్యాహ్న భోజన పథక కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో డిప్యూటీ డిఈఓ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి బి సుధారాణి ,సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.సురేష్ లు మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు విద్యార్థుల తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ ఉపాధ్యాయులతో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు సమావేశం నిర్వహించడం అభినందనీయమని, అయితే సమావేశానికి హాజరయ్యే తల్లిదండ్రులకు విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనం వండి పెట్టాలని అందుకు పిల్లాడికిచ్చే మెనూ చార్జీ మాత్రమే చెల్లించటమంటే మధ్యాహ్న భోజన కార్మికులను మరింత అప్పుల్లో నెట్టేయడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం మెనూ ప్రకారం గ్రీన్ రైస్ తో పాటు బిర్యానీ , బంగాళదుంప కుర్మా, వైట్ రైసు, పరమాన్నం వండి పెట్టమంటున్నారని, ప్రస్తుత వంట పాత్రలు సరిపోవని గ్యాస్ అదనంగా అవుతుందని, ఆకుకూరలు పప్పు బంగాళదుంపలు రేట్లు ఆకాశంలో ఉన్నాయని ఈ ధరల్లో కనీసం ఒక్కరికి 30 రూపాయలు చెల్లిస్తే తప్ప వంట చేయలేరని తెలిపారు. లేదంటే మొత్తం సరుకులు ఉపాధ్యాయులు విద్యా కమిటీలు తెప్పించి ఇవ్వాలని కోరారు. అంతేతప్ప బలవంతంగా మధ్యాహ్న భోజన కార్మికులపై ఒత్తిడి తెచ్చి వారిని మరింత అప్పుల్లోకి నెట్టి వేయవద్దన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ. జగన్మోహన్రావు, మధ్యాహ్న భోజన కార్మికులు రాజేశ్వరి అప్పల నరసమ్మ, స్వాతి, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ షాపింగ్ మాల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -విజయనగరం ఫోర్టు : విజయనగరంలో మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రముఖ సినీ హీరో కిరణ్ అబ్బవరం చేతుల మీదుగా ఎస్ ఆర్ షాపింగ్ మాల్ లో బుధవారం వినియోగదారుల సమక్షంలో వేడుకగా అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ షాపింగ్ మాల్ డైరెక్టర్ కేశవరెడ్డి మాట్లాడుతూ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా 100కు పైగా వెరైటీలు కేవలం 99 రూపాయలకు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. రాబోయే క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి, వేడుకలకు కుటుంబం అంతటికీ కావలసిన వస్త్రాలు అందుబాటులో ఉంటాయని ఇలాంటి గొప్ప అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని అన్నారు. ఎస్ ఆర్ షాపింగ్ మాల్ విజయనగరం 25 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో వెహికల్ పార్కింగ్ సదుపాయంతో కుటుంబం అంతటికి కావలసిన వస్త్రాలను ఒకే చోట విక్రయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ప్రజారోగ్య సిబ్బంది పుష్ కార్టుల పంపిణీ

విశాలాంధ్ర -విజయనగరం అర్బన్: నగర వీధులను మరింత పారిశుధ్యవరంగా తీర్చిదిద్దేందుకు సచివాలయానికి 2 చొప్పున పుష్ కార్టులను విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి సిబ్బందికి అందజేశారు. ఈ మేరకు బుధవారం 150 పుష్ కార్టులను పొలాసు పత్రి వద్ద జరిగిన కార్యక్రమంలో పలువురు ప్రజారోగ్య సిబ్బంది హాజరై పుష్ కార్టులను అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణకు పారిశుధ్యం ఎంతో అవసరమని అన్నారు. ఇందుకోసం ప్రతిపాదించిన 150 పుష్ కార్టులు అందుబాటులోకి వచ్చాయన్నారు. వాటిని ఈరోజు సిబ్బందికి అందజేసి ప్రతిరోజు నగర వీధులను మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించామన్నారు. అలాగే వాణిజ్య కేంద్రాలు వద్ద అదనపు పుష్ కార్టులను విధులు నిమిత్తం అందజేశామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లను సవాలుగా పట్టుకున్న పోలీసులు : భీశెట్టి బాబ్జి

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : డిజిటల్ అరెస్టుల పేరిట విచ్చలవిడిగా దోపిడీ చేస్తున్న సైబర్ నేరగాళ్ల ముఠాను వన్ టౌన్ సీఐ శ్రీనివాస్, ఎస్.ఐ. ప్రసన్నకుమార్, కానిస్టేబుళ్ల రవికిషోర్, రవిశంకర్, సన్యాసినా యుడు, రామరాజుల బృందం రాష్ట్రాలు దాటివెళ్లి మరీ నేరగాళ్లను పట్టుకుని అరెస్టు చేయడం అభినందనీయమని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. బుధవారం పౌర వేదిక బృందం తో కలసి వన్ టౌన్ సీఐ శ్రీనివాస్ ని సన్మానించారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ నగరానికి చెందిన ఒక విశ్రాంత ఉపాధ్యాయినికి సైబర్ ముఠా నేరగాళ్లు ఫోన్ చేసి బెదిరించి అమెనుండి 40.11 లక్షలు కొట్టేసారని, కొద్దీ రోజుల్లో విషయం తెలుసుకున్న ఆమెపోలీసులను ఆశ్రయించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పోలీసులు రంగంలోకి దిగి జమ్మూ కాశ్మీర్ కి చెందిన ముమిన్ తారిక్ భట్ సమాచారం మేరకు ముంబై, పూణే,తదితర ప్రాంతాల్లో నిఘావేసి ముఠా సభ్యులు నలుగుర్ని అరెస్ట్ చేసి వారినుండి 10 లక్షల నగదు,రూ 9.20 లక్షల విలువైన బంగారం, ఆరు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకోవడం చిన్న విషయం కాదని,మన పోలీసులు అత్యంత చాకచక్యంగా వ్యవహరించారని అందుకే జిల్లా పౌర వేదిక నుండి వారిని సత్కరించటం జరిగిందని భీశెట్టి అన్నారు.సైబర్ నెరగాళ్ల బారినపడి చాలామంది డబ్బులు నష్టపోయి బయటకు చెప్పలేని పరిస్థితి లో ఉన్నారని,విచిత్రమేమిటంటే చదువుకున్నవారు,ఉన్నత స్థాయి లో ఉద్యోగాలు చేసినవారే సైబర్ నెరగాళ్లకు చిక్కిపోయి కుమిలిపోతున్నారని పోలీసుల ప్రకటనలను ప్రజలు పట్టించుకోవాలని భీశెట్టి కోరారు.ఈ కార్యక్రమంలో పౌర వేదిక ప్రతినిధులు జలంత్రి రామచంద్ర రాజు,రొంగలి పోతన్న,పొన్నాడ కనకాచారి,ఇప్పలవలస గోపి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులకు తేదీలు ఖరారు

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: ఎస్ కోట తాసిల్దార్ కార్యాల యంలో రెవిన్యూ సరస్సులకు తేదీలు ఖరారు అయినట్లు తాసిల్దార్ అరుణ కుమారి ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులు .ఈనెల ఆరవ తేదీ నుండి జనవరి నెల 8వ తారీఖు వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రెవెన్యూ సదస్సులను అందరూ వినియోగించుకోవాలని కోరారు.

గత ప్రభుత్వ హయాంలో భారీగా బయట పడుతున్న జగన్ & కో అరాచకాలు

అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ మాజీ మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు

విశాలాంధ్ర-బొబ్బిలి: జగన్ అండ్ కో అరాచకాలు భూ దందాలో ఏ స్థాయిలో జరిగాయో భారీగా బయట పడుతున్నాయని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జోన్ 2 కోఆర్డినేటర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సుజయ్ కృష్ణ రంగారావు అన్నారు. బడా పారిశ్రామిక వేత్తలను బెదిరించి భయపెట్టి పోర్టులను పారిశ్రామిక వాడలను తన ఖాతాలో జగన్ వేసుకున్న ఘనుడు అని ఆరోపించారు. స్వేచ్ఛగా అంతా ముందుకు వచ్చి తమకు జరిగిన అన్యాయాన్ని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నారని సుజయ్ కృష్ణ రంగారావు తెలిపారు. అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా బొబ్బిలి విచ్చేసిన సుజయ్ కృష్ణ రంగారావు కు తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. బొబ్బిలి కోటలో బాణసంచా వెలిగించి సంబరాలు చేసుకున్నారు. తెలుగు దేశం పార్టీ శ్రేణులు సుజయ్ కృష్ణ రంగారావు కు పుష్పగుచ్ఛాలు శాలువాలతో అభినందనలు తెలియజేశారు. అనంతరం విలేకరుల తో మాట్లాడిన సుజయ్ కృష్ణ రంగారావు అటవీ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా చేపట్టబోయే కార్యాచరణ వివరించారు. రాష్ట్రంలో అటవీ సంపదతో ఆదాయాన్ని మెరుగుపరిచే విధంగా భవిష్యత్తు కార్యాచరణ చేపట్టామని సుజయ్ తెలిపారు. ఎర్ర చందనం అమ్మకాలు ద్వారా కార్పొరేషన్ మంచి ఆదాయం పొందుతుందని అన్నారు. రాష్ట్రంలో గ్రీనరీ పెంపొందిస్తామని. ఇకో టూరిజం డెవలప్మెంట్ చేస్తామని అన్నారు. ఆయన తో పాటు కూటమి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) స్థానిక మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు రాంబారికి శరత్, ఏం ని చైర్మన్ పువ్వుల శ్రీనివాసరావు,గెంబలి శ్రీనివాసరావు, వెలగాడ హైమవతి, మాజీ కౌన్సిల్ సభ్యులు బీసపు పార్వతి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సభ్యులు బీసపు పార్వతి, తదితరులు పాల్గొన్నారు.

7న పేరెంట్స్, టీచర్స్, సమావేశాన్ని విజయవంతం చేయండి

ఎంఈఓ జగదీశ్వర్ రావు

విశాలాంధ్ర-వేపాడ: ఈ నెల 7వ తేదీన నిర్వహించబోయే మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి జి. జగదీశ్వర రావు అన్నారు. మండల కేంద్రమైన వేపాడ మండల విద్యా వనరుల కేంద్రంలో బుధవారం మండల విద్యాశాఖాధికారులు జి.జగదీశ్వరరావు, పి బాల భాస్కరరావుల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులుతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈ నెల 7వ తేదీన నిర్వహించబోయే మెగా పెరెంట్ టీచర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని,ఇప్పటినుండే మంచి ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు.అలాగే అపార్ పెండింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. అంతరం పాఠ శాలల విజిట్స్లో పరిశీలించిన అంశాలపై చర్చించడం, లెర్నింగ్ ఔట్ కమ్స్, టి ఎల్ ఎం, లెస్సన్ ప్లాన్స్,టీచర్ డైరీలు ,టీచర్ అటెండెన్స్ ,విద్యార్థుల హాజరు, ఉపాధ్యా యుల సమయపాలన, మధ్యా న్న భోజనం,పాటశాల పరిస రాలు పరిశుభ్రత,లైబ్రరీ నిర్వహణ, కిచెన్ గార్డెన్ మొదలగు అంశాలపై విపులంగా చర్చించారు.ఈ కార్యక్రమములో అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిఆర్పి లు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్ల సమస్యలను పరిష్కరించాలి



విశాలాంధ్ర-జామి: పంచాయతీలలో పనిచేసి గ్రీన్ అంబాసిడర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో వివిధ పంచాయితీలకు సంభందించిన గ్రీన్ అంబాసిడర్లు డిమాండ్ చేసారు. ఈమేరకు బుధవారం ఎంపిడివోకు సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసారు. బకాయిలను వెంటనే చెల్లించాలని, జీవో నెం. 680 ప్రకారం 10వేలు ఇవ్వాలన్నారు. మరణించిన కార్మికుల బిడ్డలకు ఉపాధి కల్పించాలని మట్టి ఖర్చులు రూ. 15వేలు, పరిహారం రూ.5లక్షలు చెల్లించాలని డిమాండ్ చేసారు. రిక్షా బళ్ళును రిపేర్లు చేయాలని, రక్షణ పరికరాల ఇవ్వాలని కోరారు. తొలగింపులు, వేదింపులు ఆపాలని కోరారు.

విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర విజయనగరం టౌన్ : తన తండ్రి ఆరోగ్యం బాగాలేక, కాలేజీ ఫీజు చెల్లించలేక సతమతమౌతున్న విద్యార్థినికి 35వేల రూపాయలు ఫీజు చెల్లించారు జిల్లా ఆర్యవైశ్య చారిటీ గ్రూప్. ఇంటర్ మొదటి సంవత్సరం ప్రథమ శ్రేణి లో పాస్ అయిన మామిడిపాక స్వాతి కాలేజీ ఫీజు గురించి చారిటీ గ్రూపును సంప్రదించారు. వెంటనే స్పందించన గ్రూప్ అధ్యక్షులు ఆలవెల్లి శేఖర్ బుధవారం గ్రూప్ సభ్యుల సహకారంతో కాలేజీ ఫీజు చెల్లించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డిమ్స్ రాజు, కోశాధికారి సముద్రాల నాగరాజు, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బండి కామేశ్వరరావు పాల్గొన్నారు.

ధాన్యంలో 17శాతం తేమ ఉండేలా చూసుకోండి

పొలం పిలుస్తోంది లో వ్యవసాయ ఎడి విజయ

విశాలాంధ్ర-జామి: రైతులు తమవద్దనున్న ధాన్యం 17శాతం తేమ వచ్చేలా చూసుకోవాలని వ్యవసాయశాఖ ఎడి ఎల్.విజయ సూచించారు. బుధవారం మండలంలోని రామభద్రపురం అగ్రహారంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని స్థానిక మండల వ్యవసాయాధికారి పి. కిరణ్కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎడి రైతులతో పలు విషయాలపై చర్చించారు. ధాన్యం కొనుగోలుపై రైతులను సమాయత్తం చేయడమే కాకుండా విధి విధానాలు, మార్గదర్శకాలుపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు తాము కోరుకున్న మిల్లుకు అదనపు ధాన్యం మిల్లులకు లేకుండా, సరఫరా చేయవచ్చని, ధాన్యం పంపిన రెండు రోజులలో రైతుల ఖాతాకు నగదు పడుతుందని అన్నారు. పంటల భీమాకు సంభందించి డిసెంబర్ 15వతేదీ లోపు బ్యాంకుల ద్వారా కానీ, మీసేవా ద్వారా కానీ రైతుల ప్రీమియం చెల్లించుకుంటే ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజనలో రైతు ఎన్రోల్మెంట్ అవుతుందన్నారు. అనంతరం వ్యవసాయ సిబ్బందితో కలిసి పొలాలలను పరిశీలించారు. కుప్పలు పెట్టిన వరి పంటకు సంభందించి పలు సూచనలు చేసారు.

రోటరీ మ్యూజిక్ అకాడమీలో ఘంటసాల 102వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : పట్టణంలో కొత్తగ్రహారంలో గల రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీలో బుధవారం ప్రఖ్యాత గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వేంకటేశ్వర రావు 102వ జయంతి జరిగింది. అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి, ఘంటసాల వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకను ప్రారం భించి వారి సంగీత పరంపర అలాగే వారి జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రవికుమార్, వంశీకృష్ణ, శారద, భానుహర్ష, మహేశ్వర రావు, బాలాజిస్వామి, శిరీష, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.